

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
No: KNL/3`78(D)/2026`2028

### నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం.



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 270 పేజీలు - 08 వెల - 05/- శనివారం 26-09-2026

## 13 నెలల్లో గూగుల్.. 17 నెలల్లో ఆర్సెలర్

● వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీని గ్రోత్ ఇంజన్‌గా నిలుపుతామన్న లోకేశ్ ● అహ్మదాబాద్‌లో గుజరాత్ పారిశ్రామికవేత్తలతో మంత్రి సమావేశం ● ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి ● ప్రభుత్వ పనితీరు బుల్లెట్ ట్రైన్ వేగంతో ఉంటుందని పెట్టుబడిదారులకు హామీ

2



2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ,

## ఏపీ హోంగార్డులకు 10 శాతం రిజర్వేషన్

ఏపీలోని హోంగార్డులకు ప్రభుత్వం శుభవార్త

- కానిస్టేబుల్ డ్రైవర్ పోస్టుల నియామకాల్లో 10 శాతం రిజర్వేషన్
- ప్రభుత్వ పాత ఉత్తర్వులను సవరిస్తూ కొత్త జీవో జారీ
- పోలీస్ రవాణా విభాగంలో 198 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హోంగార్డులకు ప్రభుత్వం శుభవార్త వినిపించింది. పోలీస్ శాఖలో స్టైపెండరీ కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల నియామకాల్లో వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గతంలో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) సవరిస్తూ నూతన ఆదేశాలను జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న హోంగార్డులకు పెద్ద ఊరటనిచ్చింది. పోలీస్ రవాణా సంస్థ (ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్) పరిధిలో 198 స్టైపెండరీ కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెలలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నియామక ప్రక్రియ నుంచే హోంగార్డులకు కేటాయించిన 10 శాతం రిజర్వేషన్ అమలులోకి రానుంది. నూతన రిజర్వేషన్ విధానం ద్వారా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలనుకుంటున్న అర్హులైన హోంగార్డులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల హోంగార్డుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.




## జనసేనలో చేరిన యనమల కృష్ణుడు

● జనసేన పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు ● పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నేతలు ● పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు పవన్ సూచన



2

## సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తమ ప్రజాసేవ పురస్కారం

● కేరళలోని నీలంబూరులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు ● తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడి ● మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే నిజమైన నివాళి అని పేర్కొన్న రేవంత్ ● కేంద్ర ప్రభుత్వంపై ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం అంటూ తీవ్ర విమర్శలు



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

మిగతాది 2లో



## ఈసీ నియామక చట్టాన్ని సవరించాలి: జగన్

● ప్రస్తుత నియామక చట్టాన్ని సవరించాలని కేంద్రానికి డిమాండ్ ● ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలన్న జగన్ ● ఈసీలో కమిషనర్ల అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచన ● ఏపీలో గతంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపణ

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో అంతర్గత విభేదాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనం రావడం, దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేగడంపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈసీ పనితీరు, నియామకాల పద్ధతిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు

మిగతాది 2లో

## ఏపీకి ఫార్మా పెట్టుబడుల ఆహ్వానం!



క్లస్టర్ మోడల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

- అహ్మదాబాద్‌లో ఫార్మా రంగ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ ప్రత్యేకత అని స్పష్టం
- సమావేశంలో పాల్గొన్న పలు ప్రముఖ ఫార్మా కంపెనీల అధినేతలు

ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మాస్యూటికల్ రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అహ్మదాబాద్‌లో పర్యటించారు. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2026లో భాగంగా, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫార్మా రంగంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఫార్మా రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రభుత్వ ప్రత్యేకత" అని మంత్రి స్పష్టం చేశారు. 2030 నాటికి భారత ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్లకు చేరనుండగా, ఈ అభివృద్ధిలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

మిగతాది 2లో

## ఏపీలో వర్ష బీభత్సం..

తీవ్ర వాయుగుండం వల్ల రాష్ట్రంలో పంట నష్టంపై తక్షణ అంచనాకు ఆదేశం



పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు సూచన

ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్

మిగతాది 2లో


## ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?..

- చనిపోయిన, చిరునామా మారిన వారి పేర్లను తీసివేయడానికి ఇది ఉపయోగం
- అదే నియోజకవర్గంలోని ఏ ఓటరైనా ఫారం 7 ద్వారా అభ్యంతరం చెప్పవచ్చు

● దరఖాస్తు తర్వాత క్షేత్రస్థాయి విచారణ జరిపి తుది నిర్ణయం

● తప్పుడు సమాచారంతో ఫారం 7 దాఖలు చేస్తే ఏడాది జైలు శిక్ష

భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనది. ఈ జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండటం ఎన్నికల నిష్పక్షపాతానికి పునాది. ఈ క్రమంలో, జాబితాలో అనర్హుల పేర్లను చేర్చడాన్ని నిరోధించడానికి లేదా ఇప్పటికే ఉన్న అనర్హుల పేర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పౌరులకు ఒక ముఖ్యమైన సాధనాన్ని అందించింది. అదే 'ఫారం 7'. దీని ద్వారా ఓటర్ల జాబితాలోని ఏదైనా



మిగతాది 2లో

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

● అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ ● గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ ● సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్ ● అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్

2



అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

## రేపటిలోగా సీఈసీ రాజీనామా చేయాల్సిందే.!

అక్టోబర్ 2న ముంబై నుంచి నిరసన కార్యక్రమాలు ప్రారంభిస్తామని ప్రకటన

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్
- శనివారంలోగా తప్పుకోకపోతే దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- జ్ఞానేశ్ కుమార్ అతిపెద్ద దేశద్రోహి అంటూ తీవ్ర వ్యాఖ్యలు

2



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శనివారం లోగా ఆయన రాజీనామా చేయకపోతే గాంధీ జయంతి

# ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?..

ఏదైనా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయవచ్చు లేదా తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫారం 7 అంటే ఏమిటి?.. ఎందుకు ఉపయోగిస్తారు? రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం ఫారం 7ను రూపొందించారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6, వివరాలలో మార్పులకు ఫారం 8 ఉన్నట్లే, ప్రత్యేకంగా పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం 7ను కేటాయించారు. కింది సందర్భాలలో ఫారం 7ను ఉపయోగించవచ్చు:

**ఓటరు మరణించినప్పుడు.**

ఓటరు జాబితాలో పేరున్న వ్యక్తి శాశ్వతంగా వేరే ప్రాంతానికి నివాసం మార్చినప్పుడు.

ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు చోట్ల ఓటు హక్కు ఉన్నప్పుడు.

జాబితాలోని వ్యక్తి భారత పౌరుడు కానప్పుడు.

నిర్ణీత వయసు (18 ఏళ్లు) నిండకుండానే ఓటరుగా నమోదైనప్పుడు.

ఒక వ్యక్తి తన పేరును స్వయంగా జాబితా నుంచి తొలగించుకోవాలనుకున్నప్పుడు కూడా ఫారం 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎవరు, ఎలా దరఖాస్తు చేయాలి?**

ఒక నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో నమోదైన ఏ ఓటరైనా, అదే జాబితాలోని మరో వ్యక్తి పేరుపై అభ్యంతరం తెలుపుతూ ఫారం 7ను దాఖలు చేయవచ్చు. దరఖాస్తుదారు తన పూర్తి వివరాలు (పేరు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్, చిరునామా, ఫోన్ నంబర్) అందించాలి. అలాగే, ఎవరి పేరునైతే తొలగించాలని కోరుతున్నారో వారి వివరాలు, తొలగింపునకు గల కారణాన్ని స్పష్టంగా పేర్కొనాలి. ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లో ఎన్నికల సంఘం అధికారిక ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా లేదా 'బూత్ లెవల్ ఆఫీసర్' (బీఎల్‌ఓ) వద్ద ఆఫ్ లైన్‌లో పూర్తి చేయవచ్చు. దరఖాస్తు సమర్పించిన వెంటనే దరఖాస్తుదారుకు ఒక రసీదు ఇస్తారు.

**విచారణ ప్రక్రియ ఎలా జరుగుతుంది?**

ఫారం 7 దరఖాస్తు అందిన తర్వాత, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్‌ఓ) దానిని పరిశీలిస్తారు. అభ్యంతరం ఎవరి పేరు మీద అయితే వచ్చిందో, ఆ వ్యక్తికి నోటీసు పంపి, వివరణ ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తారు. అనంతరం, క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సిందిగా బూత్ లెవల్ ఆఫీసర్‌ను ఆదేశిస్తారు. బీఎల్‌ఓ విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాత నివేదికను ఈఆర్‌ఓకు సమర్పిస్తారు. ఇరుపక్షాల వాదనలు, క్షేత్రస్థాయి నివేదిక ఆధారంగా ఈఆర్‌ఓ తుది నిర్ణయం తీసుకుంటారు. సరైన కారణాలు ఉన్నాయని నిర్ధారణ అయితేనే పేరును జాబితా నుంచి తొలగిస్తారు.

**తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు**

ఫారం 7ను దుర్వినియోగం చేయడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తుంది. కేవలం రాజకీయ లేదా వ్యక్తిగత కక్ష సాధింపుల కోసం తప్పుడు సమాచారంతో ఫిర్యాదు చేయడం చట్టరీత్యా నేరం. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 31 ప్రకారం, ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రకటన చేసినట్లు రుజువైతే, గరిష్ఠంగా ఏడాది వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది. కాబట్టి, పౌరులు ఈ ఫారాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించి, నిజాయతీగల ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది.

# రేపటిలోగా సీఈసీ రాజీనామా చేయాల్సిందే..

అయిన అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్త నిరసనలు చేపడతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జ్ఞానేశ్ కుమార్ తప్పుకోకపోతే తమ ఆందోళనను దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విస్తరింపజేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నేడు అభిజీత్ దీప్కే 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "రేపటిలోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే, సీజేపీ తన దేశవ్యాప్త నిరసనను అక్టోబర్ 2న ముంబైలో ప్రారంభించి, భారతదేశంలోని ఇతర నగరాలకు కూడా తీసుకువెళుతుంది. ఈ గాంధీ జయంతి నాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

అంతకుముందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ.. జ్ఞానేశ్ కుమార్‌ను ఈ దేశానికి అతిపెద్ద ద్రోహిగా, దేశ వ్యతిరేకిగా అభివర్ణించారు. "ఎన్నికల సంఘంపై వచ్చిన ఒక నివేదిక ప్రకారం జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. మన దేశంలో ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం. కానీ, జ్ఞానేశ్ కుమార్ సీఈసీ అయినప్పటి నుంచి, ఎవరు ఓటు వేయాలో, ఎవరు వేయకూడదో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ఇది ప్రజాస్వామ్యం కాదు, నిరంకుశత్వం. దీనికి ప్రధాన కారకుడు జ్ఞానేశ్ కుమార్" అని దీప్కే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన 48 గంటల్లో పదవి నుంచి దిగిపోవాలని అల్టిమేటం జారీ చేశారు. ఎస్ఐఆర్, ఓటర్ డేటా యాక్సెస్, కొత్త ఓటర్ల నమోదు వంటి కీలక అంశాలపై ఎన్నికల సంఘంలోనే విభేదాలు తలెత్తాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సీజేపీ ఈ ఆరోపణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే సమావేశంలో పార్టీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత వ్యవస్థ దేశాన్ని ఒక పెద్ద ప్రహసనంగా మార్చేసిందని విమర్శించారు. "ఈ వ్యవస్థ అవినీతిమయమైంది, విఫలమైంది. దేశంలోని యువత మార్పును కోరుకుంటోంది. ప్రాథమిక మార్పులు అవసరమని వారు డిమాండ్ చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఈసీ నియామక చట్టాన్ని సవరించాలి: జగన్

నిలబడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం ఉద్దేశించిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్, 2023'ను పునఃసమీక్షించి, సవరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జాతీయ మీడియాలో వచ్చిన కథనాలను జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలు, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఈసీఐనెట్ నిర్వహణ వంటి అంశాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న వార్తలు ప్రజల్లో తీవ్రమైన ప్రశ్నలు, సందేహాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే.. ఏయే అంశాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, పునరుద్ధరణ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే దానిపై ప్రజలకు స్పష్టత అవసరమని జగన్ నొక్కిచెప్పారు. ఈ విషయాలపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో, గతంలో తాము కూడా మద్దతు ఇచ్చిన 2023 నాటి ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించి, సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు రావాలని కోరారు. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)లతో కూడిన త్రిసభ్య కమిటీ ద్వారానే ఎన్నికల కమిషనర్లను నియమించే పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

"పరీక్ష రాసే విద్యార్థే, తన ఎగ్జామినర్‌ను నియమించుకుంటే, ఆ అధికారి ఎంత నిజాయతీపరుడైనా ఆరోపణలకు ఆస్కారం ఉంటుంది. ఆ స్థానంలో ఒక తటస్థ వ్యక్తి ఉంటేనే మేలు" అని జగన్ ఉదహరించారు. ఈ మార్పు ఎన్నికల సంఘంపై ప్రజల గౌరవాన్ని, విశ్వాసాన్ని కచ్చితంగా పునరుద్ధరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎదుర్కొన్న అనుభవాలను కూడా జగన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఏపీలో ఎస్ఐఆర్ (రా×=) ప్రక్రియ సమయంలో అధికార పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, అనేక సందర్భాల్లో తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలోనూ డివిజన్ల పునర్విభజన తీరుపై ప్రతిపక్షంగా తాము లేవనెత్తిన అభ్యంతరాలను పక్కన పెట్టేశారని అన్నారు. ఇలాంటి చర్యలు ఎన్నికల ప్రక్రియపై ప్రజా విశ్వాసాన్ని బలహీనపరుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండటమే కాదు, అవి ఉన్నట్టుగా కనిపించాలని, వాటిని కాపాడటమే రాజ్యాంగ సంస్థల ప్రాథమిక విధి అని జగన్ తన పోస్టులో స్పష్టం చేశారు.

# జనసేనలో చేరిన యనమల కృష్ణుడు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన



పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన జనసేన, తాజాగా వైసీపీకి గట్టి షాక్ ఇచ్చింది. పలు నియోజకవర్గాలకు చెందిన కీలక వైసీపీ నేతలతో పాటు, కాంగ్రెస్ నాయకురాలు ఒకరు శుక్రవారం జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. తుని నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత యనమల కృష్ణుడు, హిందూపురం సీనియర్ నాయకుడు నవీన్ నిశ్చల్ వంటి ప్రముఖులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ పరిపాలనలో చూపుతున్న నిబద్ధత, చేపడుతున్న సంస్కరణలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు. వీరితో పాటు ఏలూరు డీసీసీబీ మాజీ ఛైర్మన్ పీవీఎల్ఎన్ నరసింహారావు, కందుకూరు, సర్వేపల్లి, కనిగిరి నియోజకవర్గాల వైసీపీ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి కూడా జనసేనలో చేరారు. తునికి చెందిన పోలిశెట్టి శేషగిరిరావు, తణుకు నుంచి దిరిశాల కృష్ణ శ్రీనివాస్, శ్రీకాళహస్తికి చెందిన సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరి, ముమ్మిడివరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, నరసరావుపేటకు చెందిన ఏలూరి ప్రసాద్ తదితరులు పవన్ కల్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులను ఉద్దేశించి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అందరినీ కలుపుకొని, సమష్టిగా పనిచేస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేనలో చేరికలు ఊపందుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఏపీకి ఫార్మా పెట్టుబడుల ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

. ప్రస్తుతం దేశంలోనే మూడో అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా రాష్ట్రం నిలిచిందని లోకేశ్ వివరించారు. 11.05 బిలియన్ డాలర్ల విలువతో భారత ఫార్మా రంగంలో టాప్-5 రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా ఉందని గణాంకాలతో సహా తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ప్రభుత్వం 2,000 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "విస్తారమైన భూమి, పోర్టుకు సమీపంగా ఉండటం, తక్కువ నిర్వహణ వ్యయాలు, బలమైన ఫార్మా ఎకోసిస్టమ్‌తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పిస్తున్నాం. మొదటి దశ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ అవకాశాన్ని వదులుకోవద్దు.. సద్వినియోగం చేసుకోవాలి" అని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. నక్కపల్లితో పాటు అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో క్లస్టర్ మోడల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. విశాఖపట్నంలోని మెడికల్ టెక్నాలజీ పార్క్ (ఏఎంటీజెడ్), రాష్ట్రంలోని 6 ఆపరేషనల్ పోర్టులు, రాబోయే 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఫార్మా రంగానికి మరింత ఊతమిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కీలక సమావేశంలో ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడీఎంఏ) జాతీయ అధ్యక్షుడు విరంచి షా, జైడస్ గ్రూప్, క్యాడిలా ఫార్మాస్యూటికల్స్, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ వంటి ప్రముఖ సంస్థల ఛైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ప్రతినిధులు, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు కూడా హాజరయ్యారు.

# ఏపీలో వర్ష బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్టు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేసినట్టు ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఆయన ఉన్నతాధికారులతో శుక్రవారం ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు పార్వతీపురం మన్యం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వెంటనే క్షేత్రస్థాయి సర్వే ప్రారంభించి, వివరాల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, అధిక తేమ వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించి, వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా దెబ్బతిన్న ముఖ్యమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని సాధ్యమైనంత మేర సంరక్షించుకోవాలని మంత్రి సూచించారు. పంటలకు హాని కలిగించే చోట నీటిని తొలగిస్తూనే, చెరువులు, జలాశయాలు, ఇతర నీటి వనరుల్లో నీటిని నిల్వ చేసి భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు, ప్రజలకు నిరంతర సహాయం అందించాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తమ ప్రజాసేవ పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ం

# ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

# 13 నెలల్లో గూగుల్.. 17 నెలల్లో ఆర్సెలర్

ఇంజన్‌గా నిలవాలని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) ఆధ్వర్యంలో జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుజరాత్ పారిశ్రామిక స్ఫూర్తి దేశానికి ఆదర్శమని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆ రాష్ట్రం సాధించిన ప్రగతి అద్భుతమని కొనియాడారు. వైబ్రెంట్ గుజరాత్ మోడల్ స్ఫూర్తితో ఏపీ కూడా శరవేగంగా దూసుకెళ్తోందని, ఈ ప్రగతిలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో, వేగవంతమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరుకు ఫలితాలే నిదర్శనమని, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే వచ్చాయని గుర్తుచేశారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో వేగం చూపిస్తున్నామని వివరించారు. గుజరాత్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో కేంద్రం సహకారంతో 'నాయుడు-మోదీజీ' జోడీతో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వేగానికి ఉదాహరణగా గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టులను లోకేశ్ ప్రస్తావించారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్, డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను కేవలం 13 నెలల్లో పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా, సుమారు 12 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రానున్న ఆర్సెలర్ మిట్టల్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన భూసేకరణ, పర్యావరణ అనుమతులు, పునరావాసం వంటి క్లిష్టమైన ప్రక్రియలను కేవలం 17 నెలల్లో పూర్తి చేశామని వివరించారు. పెట్టుబడిదారుల సమస్యలను వ్యక్తిగత సమస్యగా కాకుండా, వ్యవస్థాగత సమస్యగా చూసి శాశ్వత పరిష్కారాలు చూపుతామని భరోసా ఇచ్చారు. అందుకే కొందరు తనను సరదాగా 'ఆంధ్రా డోలో-650' అని పిలుస్తారని అన్నారు. పెట్టుబడిదారులను కేవలం అనుమతుల కోసం వచ్చేవారిగా కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. 'స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్' అనే మూడు సూత్రాలతో ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా వంటి 23 రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతిలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవంతో అమరావతిని కూడా ఉన్నతంగా నిర్మిస్తామని చంద్రబాబు పట్టుదలతో ఉన్నారని అన్నారు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పోటీపడాల్సిన అవసరం లేదని, కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అభిప్రాయపడ్డారు. ఏపీని తూర్పు భారతదేశానికి వ్యూహాత్మక గేట్‌వేగా వినియోగించుకోవాలని గుజరాత్ పారిశ్రామికవేత్తలను కోరారు. నవంబర్‌లో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ, 2047 నాటికి ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీఐఐ గుజరాత్ ప్రతినిధులు, ఏపీఈడీబీ ఉన్నతాధికారులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## గోరుకల్లు రిజర్వాయర్‌ను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ..

పాణ్యం సెప్టెంబరు 25 పల్లె వెలుగు : మండలంలోని గోరుకల్లు రిజర్వాయర్‌ను నంద్యాల



జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ శుక్రవారం సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల రిజర్వాయర్ గేట్లు తెరుచుకోవడంతో జరిగిన ప్రమాద ఘటనపై ఎస్ఆర్బిసి ఏఈలు,సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.గేట్ల నిర్వహణ విధానం, నీటి నిల్వల పరిస్థితి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ఎస్ఆర్బిసి ఏఈలు మనోజ్, శిరీష, జయచంద్ర రిజర్వాయర్ పరిస్థితులు,గేట్ల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఎస్పీకి వివరించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. రిజర్వాయర్ పరిసరాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్య,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ఉన్నారు.

## ప్రజా సమస్యపై మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ తక్షణ స్పందన.

**-13వ వార్డులో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణ పరిధిలోని 13వ వార్డు, భీమాస్ హోటల్ సమీపంలో ఉన్న నేషనల్ జూనియర్ కాలేజ్ రోడ్డు సమస్యపై రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. సదరు రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో పాటు, వర్షం పడిన ప్రతిసారీ రోడ్డుపై భారీగా నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని





స్థానిక ప్రజలు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలేజీ విద్యార్థులు, స్థానికులు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకున్న మంత్రి ఫరూక్ , సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో సంబంధిత అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. 13వ వార్డు భీమాస్ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా, గుంతలను పూడ్చేందుకు అవసరమైన 'వెట్‌మిక్స్' మెటీరియల్‌తో ప్యాచ్ వర్క్ (రోడ్డు మరమ్మతు) పనులను వేగవంతంగా చేపట్టారు. సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించినందుకు గాను 13వ వార్డు ప్రజలు, విద్యార్థులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు .

## నీటి కుంటలలో గంబుషియా చేపలు విడుదల



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25: నీటి కుంటలు నిల్వ ఉన్న ప్రాంతాలలో వైద్య సిబ్బంది గంబుషియా చేపలను వదిలారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలోని నీటి కుంటలలో దోమ లార్వాలను నివారించేందుకుగాను ఈ చర్యలు చేపట్టారు. మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వచ్చే ప్రమాదకరమైన వ్యాధులను కీర్తించడానికి ఆరోగ్య శాఖ నీటి వనరులు ఉన్న ప్రాంతాలలో ఈ చేపలను వదిలే దిశగా చర్యలు చేపట్టారు. పూర్తిగా పెరిగిన గంపుషియా చేప రోజు 100 నుండి 200 వరకు దోమల లార్వాను తింటుందని ఈ చేపలు విభిన్న వాతావరణ పరిస్థితులను నీటి కాలుష్యాన్ని తట్టుకొని జీవిస్తాయి. ఆక్సిజన్ ను పీల్చుకునేందుకు దోమ లార్వా బయటికి వస్తుందని ఆ సమయంలో కంపోజిట్ చేప లార్వాను తినేస్తుంది వ్యాధుల నిర్మూలనకు ఉపయోగకరమైన కంపోసియా చేపలను నీటి కుంటలలో వదిలారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి ,ఎంపీహెచ్వో వెంకటరమణ ,డి మౌలాలి, ఎంపీహెచ్ఏ మోహన్ నాయక్ ,ఈర్నపాడు ఎం ఎల్ హెచ్ పి నాగవేణి, ఏఎన్ఎం దేవి, ఆశాలు శేషమ్మ ,సుశీల మౌలాలమ్మలు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టైలర్ కాలనీ నందు నివాసం ఉంటున్న ఉప్పు రసూల్ బి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం.

**● పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల్ రిసోర్స్ సెంటర్ భవనంలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా వ్యవస్థకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నూతన జిల్లాకు, నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు తాత్కాలిక భవనంలో పరిపాలనా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ తొలి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతమైన పరిపాలన పరిషత్ వ్యవస్థ ప్రజలు, ప్రజాప్రతినిధులతో నేరుగా అనుసంధానమై పనిచేసే కీలకమైన స్థానిక పాలనా వ్యవస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వ్యవస్థను పటిష్టంగా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రజలతో చర్చించి, గ్రామసభలు, వార్డు సభల ఆమోదంతో కార్యక్రమాలను చేపడుతున్న విధంగానే జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన కూడా ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**జిల్లాలో సమృద్ధిగా వనరులు.. అభివృద్ధికి విస్తృత అవకాశాలు**

నంద్యాల జిల్లాలో సమృద్ధిగా సహజ, మానవ వనరులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్‌కు కూడా సముచితమైన ఆదాయ వనరులు సమకూరే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ జిల్లా ప్రజా పరిషత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు సీఈఓ, డిప్యూటీ సీఈవో లను త్వరలో నియమించే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీఈఓ, డిప్యూటీ సీఈవో లు బాధ్యతలను కొనసాగిస్తారని చెప్పారు. ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ నుంచి 45 మంది ఉద్యోగులను నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్‌కు కేటాయించినట్లు తెలిపారు. ఇకపై వారు నంద్యాల జిల్లా పరిధిలోనే విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరాం కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరం

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 25 . (పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 24 సెప్టెంబర్



2026న రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.సామాజిక సేవా భావనను పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయపడాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, రక్తదానం ఒక మహత్తరమైన సామాజిక సేవ అని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు సహకరించవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రామచంద్రుడు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత మరియు మానవతా విలువలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా "రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి" అనే సందేశాన్ని సమాజానికి అందించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు, ప్రమాద బాధితులు మరియు ఇతర అవసరమైన వారికి విలువైన సహాయం అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల ప్రజా సేవకు గోల్డెన్ నంది

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యలపై




పోరాటం.. అణగారిన వర్గాల హక్కుల కోసం గళం.. బాధితులకు అండగా నిలవడం.. సామాజిక సేవలో నిరంతర భాగస్వామ్యం.. ఇలా 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్న ఎరుకల రాజుకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ మాక్ష గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్--2026, సీజన్--5లో గోల్డెన్ నంది అవార్డుతో సత్కరించారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో గురువారం అవార్డు ప్రదాన కార్యక్రమం జరిగింది. మాక్ష గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్, సినీ కళాకారులు మాలిక్ తేజ, రాము రాథోడ్ చేతుల మీదుగా ఎరుకల రాజు గోల్డెన్ నంది అవార్డు--2026 అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను అభినందించారు.

**2001 నుంచి ప్రజల పక్షాన..**

ఎరుకల రాజు 2001 నుంచి ప్రజా ఉద్యమాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, ఎరుకల సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన దృష్టి సారించారు. హక్కులు, సంక్షేమం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల తరపున అధికారులను ప్రశ్నిస్తూ, సమస్యల పరిష్కారం కోసం తనవంతు ప్రయత్నాలు కొనసాగించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, బాధితులకు అండగా నిలవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటూ వచ్చారు. ప్రజా సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చినప్పుడు దాని పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడటం, అవసరమైన సందర్భాల్లో ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యను ముందుకు తీసుకెళ్లడం ఆయన సేవా ప్రయాణంలో భాగంగా కొనసాగింది.

**అణగారిన వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎరుకల రాజు చురుకైన పాత్ర పోషించారు. ముఖ్యంగా ఎరుకల సమాజానికి సంబంధించిన హక్కులు, సంక్షేమం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి అంశాలపై తన గళాన్ని వినిపించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని వాటి కోసం ప్రశ్నించేలా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజా సేవలో భాగంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగానూ ఆయన పనిచేశారు. అణగారిన వర్గాలకు సంబంధించిన అంశాల్లో తనవంతు బాధ్యతను నిర్వర్తించారు. ఈ క్రమంలో 2001 నుంచి 2026 వరకు సాగిన 25 ఏళ్ల ప్రజా సేవా ప్రయాణానికి గోల్డెన్ నంది అవార్డు గుర్తింపుగా నిలిచింది.

**సేవకు దక్కిన గుర్తింపు**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ వచ్చిన ఎరుకల రాజుకు గోల్డెన్ నంది అవార్డు లభించడంపై ఆయనతో కలిసి పనిచేసిన వారు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల్లో ఆయన చేసిన కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

సామాజిక సేవలో కొనసాగుతున్న వారికి అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించేలా ప్రోత్సాహం కల్పిస్తాయని వారు తెలిపారు. 25 ఏళ్లుగా ప్రజలతో మమేకమై పనిచేస్తున్న రాజుకు ఈ గౌరవం దక్కడం అభినందనీయమన్నారు.

'ఈ గౌరవం ప్రజలది' గోల్డెన్ నంది అవార్డు తనకు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని ఎరుకల రాజు అన్నారు. ప్రజా సమస్యల కోసం తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ, తన సేవలను ఆదరించిన ప్రజలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు.

**"ప్రజల కోసం చేసిన సేవే నా జీవితానికి అసలైన గౌరవం. 25 ఏళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న నాకు ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచింది. ప్రజల సమస్యలు, అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం భవిష్యత్తులోనూ నా కృషి కొనసాగుతుంది" అని ఎరుకల రాజు తెలిపారు.**

2001లో ప్రారంభమైన ప్రజా ఉద్యమ ప్రస్థానం నుంచి 2026లో గోల్డెన్ నంది అవార్డు అందుకునే వరకు సాగిన ఆయన ప్రయాణంలో ప్రజా సమస్యలు, సామాజిక సేవ ప్రధానంగా నిలిచాయి. ఈ అవార్డు తన సేవకు ముగింపు కాదని, మరింత బాధ్యతతో ప్రజల కోసం పనిచేయడానికి ప్రోత్సాహమని ఆయన పేర్కొన్నారు

# ప్రథమ నంది దేవస్థానం బ్రిడ్జి

## పునరుద్ధరణ పనులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం.

**☛కూలిన బ్రిడ్జికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు; నూతన బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు ఆమోదం.**

**☛ఉత్తర మాడవీధిలో టీటీడీ ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ప్రథమ నంది దేవస్థానం వద్ద కూలిపోయిన బ్రిడ్జి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ స్పష్టం చేశారు. గత వారంలో కురిసిన వర్షాల ప్రభావంతో ప్రథమ నంది దేవస్థానం వద్ద ఉన్న వంతెన (బ్రిడ్జి) ఒకవైపు కూలిపోవడంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను దేవస్థానం చైర్మన్ చలం బాబు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, గతంలోనే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో బ్రిడ్జి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కూలిపోయిన వంతెనకు తక్షణమే అవసరమైన మరమ్మతు పనులను చేపట్టడంతో పాటు, రాబోయే రోజుల్లో భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నూతన బ్రిడ్జి నిర్మాణానికి



అవసరమైన ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. అలాగే ప్రథమ నంది దేవస్థానం ఉత్తరం వైపు ఉన్న మాడవీధి ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన శ్రీవారి ఆలయ స్థలాన్ని కూడా మంత్రి ఫరూక్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చలం బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ఆర్డీవో విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రారెడ్డి, పబ్బతి వేణు, తాటికొండ బుగ్గ రాముడు , మహేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి

- **గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి.**
- **చిన్నారులకు నాణ్యమైన విద్య, వికాసానికి కృషి చేయాలి.**
- **విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : మంత్రి ఎన్ఎండి ఫరూక్ హెచ్చరిక.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల అర్బన్ పరిధిలోని పాన్ పట్టి ఏరియాలో ఉన్న 20 వ నెంబర్ అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అంగన్ వాడీ కేంద్రంలోని రిజిస్టర్లను, హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో



చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యత, పంపిణీ వివరాలపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఒక్కరికీ పౌష్టికాహారం సక్రమంగా అందాలని, కేంద్రాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ , రాజేష్ (బుజ్జి) , ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ ఛాంపియన్లకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘన సన్మానం.

- **సీనియర్ మెన్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన నంద్యాల జిల్లా జట్టు.**
- **క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత గుర్తింపు తేవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్ష.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ (పురుషుల) పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని, బంగారు పతకాన్ని సాధించిన నంద్యాల జిల్లా జట్టు సభ్యులను నంద్యాల మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను మంత్రి ఫరూక్ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల యువత క్రీడల్లో రాణించి



రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. క్రీడాకారులు నిరంతర సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి తన ఆశీస్సులు అందజేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఏపీఈ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, జిల్లా బేస్‌బాల్ గౌరవ సలహాదారు చలం బాబు , జిల్లాల బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శులు సుబ్బయ్య, రమణయ్య, నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ కందే శ్యామ్ సుందర్ లాల్ తో పాటు ఇతర నాయకులు, క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు విజయవంతం చేద్దాం:

**☛చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి**

మహానంది, పల్లె వెలుగు



అందరి సమిష్టి కృషితో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దామని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది దేవస్థానం కార్యాలయంలో రెండవ ధర్మకర్తల మండలి సమావేశం ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. ఉత్సవాలకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేద్దామన్నారు. బాధ్యత, క్రమశిక్షణతో సేవలు అందిద్దామని సూచించారు. అనంతరం ఆలయ అభివృద్ధి





గురించి చర్చించారు. అలాగే అధికారులు సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడుతూ.. స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల మంచిగా ప్రవర్తించి వారి మన్ననలు పొందాలన్నారు. దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈవో మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నీలకంఠ రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ధర్మకర్త మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పీజీలో ప్రతిభ చాటిన జిల్లా వాసులకు మంత్రి బీసీ అభినందనలు




బనగానపల్లె, సెప్టెంబర్ 25, పల్లెవెలుగు నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన యువ వైద్య విద్యార్థులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి పత్రిక ప్రకటనను విడుదల చేశారు .ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివి జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమన్నారు.ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన సాయి అనిల, దావాగ్ని చరణ్ రాఘవ, కైపా కల్యాణ్ కుమార్ రెడ్డిలకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వైద్య విద్యలో ప్రతిభతో పాటు సమాజ సేవ పట్ల వారు కలిగి ఉన్న సంకల్పాలను మంత్రి ప్రశంసించారు.జిల్లాకు చెందిన యువ వైద్య విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణమన్నారు. వైద్యవిద్యలో సాధించిన ఈ విజయాలు మరెంతో మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పేదలు, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. వారి భవిష్యత్ విద్యాభ్యాసం, వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## 9వ రోజుకు చేరిన వీఆర్ఏల ధర్నా



బనగానపల్లె, సెప్టెంబర్ 25, పల్లెవెలుగు 9 రోజులుగా వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శు క్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తొమ్మిది రోజుల నుండి వీఆర్ఏలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గౌస్ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వీఆర్ఏలకు కూడా పే స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్వోలుగా నియమించాలన్నారు. సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడంతో నిరసనను కొనసాగిస్తున్నామని తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం ఉపాధ్యక్షులు తలారి బాలుడు, నాయకులు తలారి సుబ్రహ్మణ్యం, కుమ్మరి హరిబాబు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



పఠాన్ చెరు, సెప్టెంబర్ 25 పఠాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, చిన్న కంజర్ల గ్రామంలో కొలువుదీరిన గణనాథుడికి ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్ మల్లెపల్లి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు, లావణ్య, అనన్య శ్రీ, అక్షిత్ సాయి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు అందరూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం విగ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో గణనాథులు లడ్డు కూడా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై బద్వేలు ఎమ్మెల్యేకు ఏబీవీపీ వినతిపత్రం

బద్వేల్, సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు ):రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న



స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)బద్వేలు శాఖ ఆధ్వర్యంలో బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధా ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 6,800 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అదేవిధంగా పీజీ విద్యార్థులకు సంబంధించిన జీఓ నెం.77పై ప్రభుత్వం పునఃపరిశీలించి జీఓ నెం.77 ను రద్దు చేయాలని అభిలాష్ కోరారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా అధికారులు పర్యవేక్షించాలని,విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తరఫున విజ్ఞప్తి చేసినట్లు అభిలాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బద్వేలు బాగ్ కన్వీనర్ చంద్ర,ప్రశాంత్, సాయి, చందు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు మండల అభివృద్ధికి కృషి చేశా- మానసవీణ



బనగానపల్లె, సెప్టెంబర్ 25, పల్లెవెలుగు ఐదు సంవత్సరాలు మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశానని మాజీ ఎంపీపీ హసావత్ మానసవీణ తెలిపారు . శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షురాలిగా హసావత్ మానస వీణ ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అధ్యక్షురాలుగా నాకు ఈ అవకాశం కల్పించి, నాపై నమ్మకం ఉంచి ఎంపీపీగా నియమించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాల మండల అభివృద్ధి కోసం పని చేసినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ కి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి, బనగానపల్లె మండల మండలంలోని వైసీపీ నాయకులకు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో నాకు సహకరించిన మండల ప్రజలకు, ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి బలోపేతం కోసం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై నా వంతు కృషి చేస్తూ ముందుకు సాగానని తెలిపారు. మండల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాని, పదవి ఉన్నా లేకపోయినా మీ ఆదర అభిమానాలు ఇలానే కొనసాగాలన్నారు.తన పదవీకాలంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.

## మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

బనగానపల్లె, సెప్టెంబర్ 25,పల్లెవెలుగు సంజామల మండలంలో రెండు మద్యం




దుకాణాల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు కోయిలకుంట్ల సర్కిల్ ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. లైసెన్స్ కోసం ఆసక్తిగలవారు ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున రుసుము చెల్లించి లాటరీ ప్రక్రియలో పాల్గొనవచ్చునన్నారు. దరఖాస్తుల సమర్పణకు అక్టోబరు 1 తుది గడుఉందన్నారు.అక్టోబరు 5న నంద్యాల కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా దుకాణాలను కేటాయిస్తామని వెల్లడించారు. మండలంలో మద్యం దుకాణాలను నిబంధనలకు లోబడి మండలంలో ఎక్కడైన దుకాణాన్ని ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చుని స్పష్టం చేశారు. దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో సమర్పించవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ శాఖ ఎస్సై సందీప్ యాదవ్ ఎస్ఐ రమణయ్య పాల్గొన్నారు.

## ఆరు గ్రామాలలో ప్లాట్ల వెరిఫికేషన్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఆరు గ్రామాలలో తహసిల్దార్ పద్మావతమ్మ శుక్రవారం పర్యటించారు. పరమటూరు ఈర్నపాడు గాలి చెన్నయ్యపాలెం, నారాయణపురం సంత జూటూరు, గ్రామాలలో గతంలో ఇళ్ల స్థలాలకు మంజూరు చేసిన ప్లాట్ లకు సంబంధించి తాసిల్దార్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, మండల సర్వే నాగప్రసాద్ తో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేలు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు

**-వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి**

**-పట్టణ సీఐ నాగరాజారావు**

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరంలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సిఐ నాగరాజరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల గౌరవాధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని శిశు మందిరాలలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్, సమితి కార్యదర్శి న్యాయవాది మురళీధర్ సభ్యులు గంగాధర్, కోశాధికారి వజ్రాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం..

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం,,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 26 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల పరిధిలోని టీ. సోమలగూడూరు గ్రామంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నూతన స్వర్ణా గ్రామ సచివాలయం, మిట్టసోమాపురం రోడ్డులో ఎంపీఏపీ పాఠశాల నూతన తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం జుమ్మా మసీద్, శ్రీ బీరప్ప స్వామి ఆలయాలను సందర్శించి ప్రార్థనలు నిర్వహించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.40 లక్షల విలువైన జజ రోడ్లు, డ్రైనేజీ పనులకు ాజ కాలనీ రోడ్, కొట్టాల (ఆంజనేయ స్వామి ఆలయం), మఠం రోడ్ ప్రాంతాల్లో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్నదాత సుఖీభవ, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి సంక్షేమ పథకాలతో పాటు రూ.1.40 కోట్ల విలువైన జజ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని తెలిపారు. అలాగే గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం” అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్టీ నాయకులతో కలిసి విందు భోజనం చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




కర్నూలు ఎంపీ, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, ఎంపీడీఓ, ఎంఆర్ఓ, స్వర్ణ సచివాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు, మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొబ్బరికాయ కొట్టారు... వంతెన మాత్రం కట్టలేదు!

**● రూ.22 లక్షలు మంజూరైనా పనులు ఎక్కడ?. ● వారం రోజుల్లో ప్రారంభించాలి.. లేకపోతే మళ్లీ ఉద్యమమే: సీపీఐ.**



ఆదోని (పల్లె వెలుగు): ఆవుదూడ వంక వద్ద ఆర్‌ఆర్ లేబర్ కాలనీ ముఖద్వారంలో నిర్మించాల్సిన నూతన వంతెన పనులు వెంటనే ప్రారంభించాలని సీపీఐ డిమాండ్ చేసింది. రూ.22 లక్షలు మంజూరై, భూమిపూజ నిర్వహించి రెండు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంపై సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ప్రజలను సమీకరించి మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సీపీఐ ఆదోని పట్టణ కార్యదర్శి టీ. వీరేష్ హెచ్చరించారు.

సీపీఐ నాయకులు ఆర్‌ఆర్ లేబర్ కాలనీ ముఖద్వారం వద్ద నూతన వంతెన నిర్మించాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీ. వీరేష్ మాట్లాడుతూ.. సుమారు మూడు నెలల క్రితం ఓ లారీ అదుపుతప్పి వంకలో పడిపోయిన ఘటన జరిగిందన్నారు. ఈ మార్గం గుండా ఆర్‌ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌కు ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు.

లారీ ప్రమాదం జరిగిన రోజున పాఠశాలలో యోగా డే కార్యక్రమం ఉండటంతో విద్యార్థులు ఆ సమయంలో అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వంతెన నిర్మించాలని సీపీఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించి పోరాటాలు చేపట్టినట్లు తెలిపారు.

సీపీఐ ఉద్యమాల ఫలితంగా నూతన వంతెన నిర్మాణానికి సుమారు రూ.22 లక్షలు మంజూరయ్యాయని వీరేష్ తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే సమక్షంలో జూలై 24న కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తామని హడావుడి చేసినా.. ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు.

భూమిపూజకే పరిమితమా? అంటూ ప్రశ్నించిన వీరేష్.. ప్రజలు, విద్యార్థుల భద్రతతో ముడిపడి ఉన్న వంతెన నిర్మాణంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన తర్వాత కూడా చర్యలు ఆలస్యం చేయడం సరికాదన్నారు.

వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వారం రోజుల్లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలను సమీకరించి మరోసారి రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కే. రమేష్ కుమార్, డీహెచ్‌పీఎస్ నియోజకవర్గ కార్యదర్శి ఏ. విజయ్ కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు కే. హనుమప్ప, నాగరాజు, శివప్ప, ఎంకప్ప తదితరులతో పాటు కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీలకే ఆదోని మేయర్ పీఠం!.

**● జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కేటాయించాలి. ● 76 శాతం బీసీ ఓటర్లు ఉన్నప్పుడు న్యాయం చేయాలి: బీసీ ఫెడరేషన్.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పీఠాన్ని జనాభా ప్రాతిపదికన అత్యధికంగా ఉన్న బీసీలకు రిజర్వ్ చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాల్మీకి దస్తగిరి నాయుడు డిమాండ్ చేశారు. ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాల్మీకి దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. 161 ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోని పట్టణంలో బీసీ వర్గాలకు అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదోని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని కోరారు.

మున్సిపల్ అధికారులు ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డుల్లో మొత్తం 1,76,676 మంది ఓటర్లు ఉన్నారని నాయకులు తెలిపారు. వీరిలో 86,694 మంది పురుషులు, 89,946 మంది మహిళలు, 36 మంది ఇతరులు ఉన్నారని పేర్కొన్నారు.

అదే జాబితా ప్రకారం ఎస్టీ ఓటర్లు 1,612 మంది, ఎస్సీ ఓటర్లు 2,598 మంది, బీసీ ఓటర్లు



1,34,886 మంది, ఓసీ ఓటర్లు 15,881 మంది ఉన్నట్లు వివరించారు. ఈ లెక్కల ఆధారంగా బీసీ వర్గాలకు అత్యధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని, అందువల్ల చైర్మన్ పీఠానికి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. “జనాభా ఎక్కువ.. హక్కు కూడా జనాభా ప్రాతిపదికనే ఉండాలి” అని బీసీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, సబ్ కలెక్టర్, తహసీల్దార్ తదితర అధికారులు స్పందించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఆదోని మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ విషయంలో బీసీ జనాభా, ఓటర్ల వివరాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని బీసీ ఫెడరేషన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి. సాయిబాబా, డివిజన్ ఉపాధ్యక్షులు కత్తి హనుమంతరావు, దేవిశెట్టి ప్రకాష్, గౌరవ సలహాదారు బండారి రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంఆర్ఓ షేక్ శావలి, తాలూకా ఉపాధ్యక్షులు మాలేకార్ శ్రీనివాసులు, ఎం. వీరభద్ర, పట్టణ ఉపాధ్యక్షులు ఎం. రామకృష్ణ, ఈస్వి షేక్ శావలి, జనరల్ సెక్రటరీ మల్లేశ్వరప్ప, పట్టణ గౌరవ సలహాదారులు నల్లారెడ్డి, సరోజ హరీష్, ఎస్.ఎల్. మహదేవప్ప, లక్ష్మణ్ యాదవ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భరత్ చొరవతో నలుగురికి రూ.9.34 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా కర్నూలు నగరానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చొరవతో ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన జవీ=ఖీ చెక్కులను మంత్రి టీజీ భరత్ ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. కర్నూలు నగరంలోని అశోక్ నగర్‌కు చెందిన మాధవికి రూ.4,00,400 చెక్కును అందించారు. అలాగే పఠాన్ నవాజ్ ఖాన్‌కు రూ.2,84,734, నూరున్నిసాకు రూ.95,790, షేక్ నజ్నీన్ (చైల్డ్), జ/శీ ఎన్. మాలిక్ బాషాకు రూ.1,53,930 ఆర్థిక సహాయం మంజూరైంది. నలుగురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.9,34,854 ఆర్థిక సహాయం అందింది. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన

# పరిష్కారం చూపాలి.




**● అర్జీల పరిష్కారంలో వేగం, నాణ్యతతో పాటు అర్జీదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. ● వన్ మంత్ - వన్ కాన్స్టిట్యూయెన్సీ - ఫోర్ విజిట్స్‌లో కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో "వన్ మంత్ – వన్ కాన్స్టిట్యూయెన్సీ – ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు చేరువగా పరిపాలన అందించేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాల్లో కార్యక్రమం పూర్తయిందని, ప్రస్తుతం నందికొట్కూరులో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా వారి ప్రాంతంలోనే సమస్యలను పరిష్కరించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి అర్జీని నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించి, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**భూ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు**

జిల్లాలో అసైన్డ్, ఇనామ్, చుక్కల భూములకు సంబంధించిన సుమారు 65 వేల ఎకరాల సమస్యలకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఇనామ్ భూములను వెబ్‌ల్యాండ్‌లో 'పట్టా'గా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇనామ్ భూముల మార్పిడి అధికారాలు ఆర్డీఓలకు అప్పగించినందున రైతులు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. చుక్కల భూముల సమస్యలను నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, పాత రికార్డుల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులను ఆదేశించారు. 20 ఏళ్లకు పైగా సాగు అనుభవంలో ఉన్న అర్హత కలిగిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

**ఇళ్ల స్థలాలు, పింఛన్ల అర్హతపై ప్రత్యేక పరిశీలన**

'హౌసింగ్ ఫర్ ఆల్' కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాల కేటాయింపుపై అర్హులైన లబ్ధిదారులను, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి అవసరమైతే కొత్త స్థలాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో 1.5 సెంట్ల స్థలం పొందిన అర్హులైన లబ్ధిదారులు నిబంధనల మేరకు పాత పట్టాను స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చినట్లయితే 3 సెంట్ల స్థల కేటాయింపును పరిశీలించాలని సూచించారు. పింఛన్లు, రైస్ కార్డుల అర్హతను కుటుంబ వివరాలు, భూమి విస్తీర్ణం తదితర నిబంధనల ఆధారంగా పరిశీలించి, ఆధార్ అనుసంధానిత సిస్టమ్ ద్వారా భూమి వివరాలను ధ్రువీకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గంలో రీ-సర్వే అనంతరం తలెత్తిన సర్వే నంబర్ల పునరావృతం, సర్వీస్ ఇనామ్, ఇనామ్, ఎండోమెంట్ భూములు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దుద్యాల శ్మశాన వాటిక, పాములపాడు ఇళ్ల స్థలాల సమస్యలపై ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీడ్ హబ్ అభివృద్ధి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, పల్లె పండుగ–3లో సీసీ రోడ్ల నిధులను రూ.1 కోటి నుంచి రూ.1.50 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

**వన్ మంత్ - ఫోర్ విజిట్స్" ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

)జూపాడుబంగ్లా గ్రామ పంచాయతీగా ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, గ్రామస్తులకు జారీ చేసే ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల్లో ఇప్పటికీ 80 బన్నూరు రెవెన్యూ విలేజ్‌గా నమోదవుతోందని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జూపాడుబంగ్లాను ప్రత్యేక రెవెన్యూ విలేజ్‌గా ఏర్పాటు చేసి, గ్రామానికి అవసరమైన అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

2)జూపాడుబంగ్లా గ్రామంలో తాగునీటి సరఫరా కోసం సుమారు 40 సంవత్సరాల క్రితం రెండు కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేశారని గ్రామ ప్రజలు తెలిపారు. పైప్‌లైన్లు పాతబడిపోవడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయని, ఒక చోట మరమ్మతులు చేపడితే మరోచోట లీకేజీ ఏర్పడుతోందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినందున, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3)నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన బోరెల్లి సరోజమ్మకు తన పేరు మీద గోకులం షెడ్ మంజూరు కాగా, జనవరి చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, పీఎఫ్ఎంఎస్ వెండర్ ఐడీ జనరేట్ కాకపోవడంతో ఇప్పటివరకు బిల్లు అప్‌లోడ్ చేయలేకపోయామని పేర్కొన్నారు. ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకుని, తనకు రావాల్సిన బిల్లు మొత్తాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు








మహానంది, పల్లె వెలుగు అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అంగన్వాడీ టీచర్లు సావిత్రి, లక్ష్మీనారాయణమ్మ, కొండమ్మ, షాహిన్, పుష్పలత, చంద్రలీలా,వకులాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, అబ్బిపురం, గాజులపల్లె, శ్రీనగరం తదితర గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులను ఆహ్వానించారు. అలాగే గాజులపల్లె అంగన్వాడి కేంద్రం 5లో మాబు సాహెబ్ భార్య షేక్ కౌసర్ జానీ 12 విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం , బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.గర్భిణీలు నార్మల్ సాధారణ కాన్పు కోసం ప్రయత్నం చేయాలని , పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు.

# ఎస్టీ కాలనీ విద్యుత్ మస్యలు పరిష్కరించేదేప్పుడు..

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ఎస్టి కాలనీ లో అంధకారం..**

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు):పోరుమామిళ్ల మండలం రంగసముద్రం



పంచాయతీ ఎస్టీ కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. రెండు వారాల క్రితం చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో రెండు స్తంభాలు విరిగిపోయినా, అధికారులు నామమాత్రపు పనులతో సరిపెట్టి మిగిలిన పనులను వదిలేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా టౌన్ కరెంటు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి గురప్పాగారిపల్లి గ్రామానికి చెందిన పోరుమామిళ్ల ప్రసన్న కు ఎస్టి కాలనీకి వెళ్లి వారి సమస్యను తెలుసుకొని విద్యుత్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించాలని తెలియచేసారు వెనువెంటనే ప్రసన్నకుమార్ (అయ్యప్ప )కాలనీని వెళ్లి ఎస్టి కాలనీ ప్రజలు విద్యుత్ సమస్యలతో పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

# ఆత్మకూరులో మంచినీటికి శాశ్వత పరిష్కారం

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25:



ఆత్మకూరు పట్టణంలో మంచినీటి శాశ్వత పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులో 21 కోట్ల రూపాయలతో హైబ్రి డ్ మోడల్ నిధులతో నూతన పురపాలక సంఘం భవన నిర్మాణానికి గాను భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. 26 లక్షల రూపాయలతో 84 నూతన కంపాక్టర్ బిన్నులు ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బుడ్డా మాట్లాడారు. 2014 2019లో ఆత్మకూరు మునిసిపాలిటీలో 120 కోట్ల రూపాయలతో డ్రింకింగ్ వాటర్ పనులను మొదలు పెట్టాలని అనుకున్నామని బుడ్డా పేర్కొన్నారు. తర్వాత వైయస్సార్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను ఆపివేయడం జరిగిందని అన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో 140 కోట్లతో ఆత్మకూరు మునిసిపాలిటీలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా త్వరలో పూర్తి అవుతుందని అన్నారు. పట్టణంలో పదివేల ఇళ్లకు ఇంటింటికి కొలాయి కనెక్షలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి ఆత్మకూరు వరకు పైపులైన్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2028 నాటికి పైపులైన్ల నిర్మాణం పూర్తి అయ్యేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రింకింగ్ వాటర్ స్కీంలకు గాను 15 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగినది అన్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు అభివృద్ధికి గాను 15 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగిందని అన్నారు. 2014 – – 2019లో నియోజకవర్గ అభివృద్ధికి 1700 కోట్లు తెచ్చుకోవడం జరిగిందని, ఈ ఏడాది మరో 750 కోట్ల రూపాయలను నియోజకవర్గ అభివృద్ధి కొరకు మంజూరు చేయించుకోవడం జరిగిందని అన్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఆర్థిక లోటును అధ్వానంగా చేసినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గాలకు నిధులను కేటాయిస్తున్నారని బుడ్డా చెప్పారు.




**ఏం చేశారని ఓట్లు అడుగుతారు**

గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయని, గ్రామాలలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ప్రజలకు ఏం చేశారని, ఓట్లు అడుగుతారని బుడ్డా ప్రశ్నించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలలో వేసిన సిమెంట్లు రోడ్లమీదనే వైసీపీ నాయకులు తిరుగుతున్నారని బుడ్డా అన్నారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు మేము చేసిన అభివృద్ధి వారికి కనపడటం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ విషయంలో ప్రజలకు మంచి పరిపాలన ఇచ్చాము కాబట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిని గుర్తించి ఓట్లు వేయమని ప్రజలకు ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోనిలో కలుషిత నీరు..

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా?

**తాగునీటి నాణ్యతపై అధికారుల నిర్లక్ష్యమా?**

**నీటి నమూనాలు పరీక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని పలు ప్రాంతాల్లో కలుషితంగా,



అపరిశుభ్రంగా తాగునీరు సరఫరా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికిగా కనిపిస్తున్న నీటిని తాగునీటిగా వినియోగించాల్సి రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. కలుషిత నీటిని వినియోగించడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు సహా పలువురు దగ్గు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని చెబుతున్నారు. అయితే ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోవడంతో
స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాగునీరు కలుషితం కావడానికి కారణమేంటి? అనే విషయాన్ని అధికారులు వెంటనే గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించాలని, నీటి సరఫరా పైపులైన్లు, లీకేజీలు తదితర అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. కలుషిత నీటి సరఫరాకు అడ్డుకట్ట వేసి, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అత్యవసర సమయంలో 100, 112 నెంబర్లకు ఫోన్ చేయండి



మహానంది, పల్లె వెలుగు మహిళలు అత్యవసర సమయంలో 100, 112 నెంబర్లకు ఫోన్ చేస్తే, వెంటనే పోలీసులు తమ వద్దకు వస్తారని నంద్యాల ఏఎస్పీ సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు భవనంలో ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ....ఆడపిల్లల చదివే ఇంటికి వెలుగని అన్నారు.ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివిస్తే వారు ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మహానంది పోలీస్ స్టేషన్లో మహానందిలోని లాడ్జిల యజమానులతో ఏఎస్పీ సమావేశం నిర్వహించారు. మైనర్లకు రూములు ఇవ్వరాదన్నారు. రూముల కోసం వచ్చే వారివి తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని వారి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహానంది, శక్తి టీం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో అభివృద్ధి లక్ష్యంగా కమిటీలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రశాంతత, అభివృద్ధి లక్ష్యంగా కూటమి నాయకులు విద్యా కమిటీలను ఎంపిక చేసుకోవలసిన అవసరం ఉందని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం బుక్కాపురం గ్రామ సమీపంలోని రాయల్ ప్లాజా వద్ద సమావేశం నిర్వహించారు.ఈనెల 29న జరిగే విద్యా కమిటీ ఎన్నికల్లో భాగంగా పలు అంశాలపై జనసేన పార్టీ నాయకులు సమీక్ష నిర్వహించారు. వివాదాలకు చోటు ఇవ్వకుండా ఏకగ్రీవంగా నియమించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో, పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కూటమి నాయకులు విద్యార్థుల భవిష్యత్తును పాఠశాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా కమిటీ నియామకంలో బాధ్యతగా వ్యవహరించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు చక్రపాణి , శివ ,మురళి, శ్రీను, మహేంద్ర ,రమేష్, చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు



అర్బన్-1 మండలంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని 'మార్పు కథ' కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 'మార్పు కథ' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్-1 మండల అధ్యక్షుడు ఎన్. రామాంజనేయులు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె చిన్నయ్య, జిల్లా కార్యదర్శి రామమోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు యాదవ్, పాణ్యం కోఆర్డినేటర్ మద్దిలేటి రెడ్డితో పాటు పలువురు జిల్లా, మండల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోమాత సంరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి



నందికొట్కూరు,( పల్లె వెలుగు): సెప్టెంబర్ 25: గోమాత సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని గోమాత సంరక్షణ సంకల్ప దీక్షపరుడు సఫారే గోవిందరాజులు కోరారు. నందికొట్కూరులో సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఆధ్వర్యంలో గోమాత సంరక్షణ, జాతీయ స్థాయిలో గుర్తింపు అంశాలపై సమావేశం నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వ్యవసాయంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని గోవిందరాజులు తెలిపారు. గోసంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని, సంరక్షణ సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ పశుసంపద పరిరక్షణతో రైతులకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మిడుతూరు రోడ్డులోని గోసంరక్షణ కేంద్రం ద్వారా రైతులకు ఉచితంగా ఆవులను అందించడంతో పాటు, ప్రజలకు ఆవుపాలు, ఆవుపేడను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో స్మరణ న్యూస్ రిపోర్టర్ పీట్ల రవి, అల్వాల కిషోర్, మాలే రాజేష్, రవి, యశ్వంత్, పార్థసారథి, విశ్వనాథం, శేషయ్య, బచ్చు శ్రీనివాసులు, హరికృష్ణ, మధుమోహన్ చౌదరి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం

బనగానపల్లె, సెప్టెంబర్ 25, పల్లెవెలుగు మండలంలోని నందవరం చౌడేశ్వరి



దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25:



పిల్లలలో నులిపురుగుల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతూ ఉన్నాయి. ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో ప్రపంచ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరముల లోపు వయసు కలిగిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తూ ఉన్నారు. ఈ నులిపురుగుల కారణంగా పిల్లలు తిన్న ఆహారాన్ని పురుగులు తినేస్తాయి. దీనితో రక్తహీనత, బరువు తగ్గడం, పొట్ట పెద్దగా అవ్వడం, రోజు కడుపు నొప్పి, వాంతులు ,తీవ్రమైన విరేచనాలు, మలబద్ధకం లాంటి సమస్యలకు దారి తీస్తాయి. జీర్ణ సమస్యలు, బలహీనత, అలసట, అనీమియా, మలద్వారం వద్ద దురద లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని నివారించేందుకుగాను, పిల్లలలో రక్తహీనతను తగ్గించేందుకు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకుగాను పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యం పరిధిలో ఉన్న బండి ఆత్మకూరు పార్నపల్లి ఏ కోడూరు బి కోడూరు ఎర్రగుంట్ల సబ్ సెంటర్ లతోపాటు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నత పాఠశాలలు జూనియర్ ప్రభుత్వ కళాశాల తో పాటు కస్తూరిబా ఆదర్శ పాఠశాలల్లో 5,296 మంది ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు కలిగిన పిల్లలు ఉన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5,137 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కస్తూరిబా పాఠశాలలో వైద్యాధికారి సవిత, బికోడూరు ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి భావనా రెడ్డి పాల్గొని పిల్లలకు మాత్రలను పంపిణీ చేశారు.

**నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో**

నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దదేవరాపురం భోజనం సంత జూటూరు పరమటూరు లింగాపురం ,గాలి చెన్నయ్యపాలెం, ఈర్నపాడు కడమల కాల్వ, సింగవరం సబ్ సెంటర్ల పరిధిలో 4,500 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించారు.4,356 మంది పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలను పంపించేశారు. ఆరోగ్యం కేంద్రం పరిధిలో ఉన్న నెమళ్లకుంట , నారపురెడ్డి కుంట చెంచుగూడెం లను వైద్య సిబ్బంది సందర్శించి గిరిజన పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు దినేష్ బాబు, హేమంతా సమీరా, ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - 'రాయలసీమ రైజింగ్'తో ప్రాంతీయ అభివృద్ధికి నూతన దిశ.

**☛ఉద్యాన, వ్యవసాయ, నీటిపారుదల రంగాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి.**

**☛జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేసి రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలో "వన్ మంత్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, నందికొట్కూరు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఎమ్మెల్యేకు కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాంతంలోని వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, రహదారి తదితర రంగాల అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించేలా "రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ

రాయలసీమలో విస్తృతంగా సాగు చేస్తున్న ఉద్యాన పంటలను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసి రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, అధిక ఆదాయం కల్పించడమే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. మదనపల్లెలో గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించనున్నట్లు, దీనికి "రాయలసీమ రైజింగ్" అనే నినాదాన్ని రూపొందించినట్లు చెప్పారు. రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను సమీకరించడంతో పాటు ఉద్యాన, నీటిపారుదల, రహదారి మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

నంద్యాల జిల్లాలో ఉద్యాన సాగు విస్తరణకు సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా



ప్రణాళిక

ప్రస్తుతం నంద్యాల జిల్లాలో సుమారు 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి, మూడు దశల్లో ఉద్యాన రంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి, రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఆదాయం ఉన్న మండలాల్లో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ అధిక ఆదాయ పంటలను ప్రోత్సహించి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

డోన్ ప్రాంతంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్రాధాన్యత

డోన్ ప్రాంతంలో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, భూమి స్వభావం ప్రతికూలంగా ఉన్నప్పటికీ రైతులు ఉద్యాన పంటల ద్వారా మంచి ఆదాయాన్ని సాధిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతుల అనుభవాలను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ప్రతి స్థాయి అధికారి భాగస్వామ్యంతోనే 'రాయలసీమ రైజింగ్' విజయవంతం

"రాయలసీమ రైజింగ్" కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖలు పరస్పర తీసుకెళ్లాలని సూచించారు. రైతుల పొలాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సాగు విధానాలు, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలను వీడియో రూపంలో చిత్రీకరించి, వాటిని సంబంధిత వేదికలకు ట్యాగ్ చేసి పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

తలసరి ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి

నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా తలసరి ఆదాయంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, తక్కువ తలసరి ఆదాయం ఉన్న మండలాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యాన, ఆయిల్‌పామ్ తదితర అధిక ఆదాయ పంటల ద్వారా వ్యవసాయ ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను పెంచి, ఆయా మండలాల స్థూల దేశీయోత్పత్తి (జిడిపి), తలసరి ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

నందికొట్కూరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి

నందికొట్కూరు ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో తదుపరి ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామన్నారు. "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమం ద్వారా రాయలసీమలోని ఉద్యాన, వ్యవసాయ రంగాలకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కలెక్టర్ తెలిపారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన

బద్వేల్, సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు):బద్వేల్





మండలం, మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్‌తో పాటు బద్వేల్ మండలం ఎత్తిరాజుపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రను వేయించడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల శరీరంలో రక్తహీనతను నివారించడంతో పాటు కడుపునొప్పి వంటి సమస్యలు రాకుండా ఉంటాయని, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా గ్రహించి చదువుపై దృష్టి సారించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు.

భోజనం ముందు, భోజనం తర్వాత, బహిరంగ ప్రదేశాలకు వెళ్లిన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే-ఫ్రైడేగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

అనంతరం ఎత్తిరాజుపల్లి గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమం కింద సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం సమీక్షతో పాటు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సమావేశాన్ని నిర్వహించి వైద్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందించారు.

కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పాల్గొని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం ప్రాముఖ్యతను ఆరోగ్య విద్య ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ విజిత, హెల్త్ సూపర్‌వైజర్ కె. సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఆరోగ్య కార్యకర్తలు వాణిశ్రీ, భానుమతి, కృష్ణవేణి, మహాలక్ష్మమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హర్షిత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలి ఏడాది.. సాయం కోసం ఎదురుచూపులు!

ఆదోని (పల్లె వెలుగు): భారీ వర్షాలకు ఇల్లు



కూలిపోయి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదని కోసిగి మండల కేంద్రంలోని సిద్దప్ప పాలెంకు చెందిన నిరుపేద వృద్ధురాలు మందుల నరసమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఇంటి నంబర్ 7/63లోని తన ఇల్లు పూర్తిగా కూలిపోయిందని నరసమ్మ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇల్లు కూలిపోవడంతో నిలువ నీడ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని వాపోయారు. ఇల్లు కూలిపోయి ఏడాది గడిచినా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు. నిరుపేద వృద్ధురాలినైన తన పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ నిర్వహించిన లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లిలో నరసమ్మ అర్జీ సమర్పించారు. తన పరిస్థితిని అధికారులు పరిశీలించి, ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా తక్షణమే ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన ఆర్థిక సహాయం అందించి సురక్షితమైన ఆవాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. "ఏడాది గడిచింది.. ఇల్లు లేదు.. ప్రభుత్వం సాయం కోసం ఇంకా ఎదురుచూస్తున్నాను" అంటూ వృద్ధురాలు అధికారుల ముందు తన ఆవేదనను వ్యక్తం చేశారు. పేద వృద్ధురాలి పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలని ఆమె కోరారు.

# వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలిపిన పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మున్సిపల్



కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంత్రి టీజీ భరత్ గుప్తా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... 45 సంవత్సరాల నుండి కర్నూలులో గణేష్ నిమజ్జనం ఘనంగా జరుగుతూ ఉన్నదని , ఈ సంవత్సరం ఎల్ఈనో ప్రభావంతో వర్షాలు లేక కేసీ కాలువ కు నీరు రాలేదని ఈ సందర్భంగా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నిమజ్జనానికి ఏ విధంగా ఏర్పాటు చేయాలి అన్న విషయం పై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు.ఆ తర్వాత రాష్ట్ర మంత్రులు, అధికారుల తో చాలా మార్లు విచారించడం జరిగిందని తెలిపారు.

సుంకేసుల బ్యారేజ్‌లో నీటి లభ్యత లేకపోవడం, గత రెండు దశాబ్దాల రికార్డులతో పోలిస్తే అత్యల్ప నీటి మట్టం ఉండటం వల్ల అక్కడి నుంచి కేసీ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేని పరిస్థితి నెలకొందన్నారు. ఉన్న కొద్దిపాటి నీటిని త్రాగునీటి అవసరాల కోసం నిలువ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా నిర్ణయం తీసుకోవటానికి నిశ్చయించి ఈ నిమజ్జనం విషయానికి కూడా అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ నన్నూరు టోల్గేట్ ,తడకనపల్లి మరియు ఉల్లిందకొండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు చేయటం జరిగింది అని మంత్రి తెలిపారు.ఈ నేపథ్యంలో కేసీ కెనాల్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో అవసరమైన గోడలను నిర్మించి, సుమారు 600 మీటర్ల మేర ప్రాంతాన్ని ట్యాంక్ తరహాలో నీటి నిల్వ చేయడానికి సిద్ధం చేసి కర్నూలు నీటి సరఫరా కేంద్రం నుండి రోజువారీగా ట్రీట్మెంట్ తర్వాత వచ్చే నీరు, బ్యాక్‌వాటర్ తదితర మార్గాల ద్వారా సుమారు 20 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు అందుబాటులోకి తెచ్చి నిమజ్జన సమయానికి అక్కడ దాదాపు 9 అడుగుల మేర నీటి మట్టం ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. దీనివల్ల భక్తులు, వినాయక విగ్రహాల ను నిమజ్జనం చేసుకునే అవకాశం కల్పించడం చేశామని అన్నారు. ప్రజలు సంతోషంగా కేసీ కెనాల్ లో నిమజ్జనం కార్యక్రమం చేసుకున్నారని తెలిపారు. పెద్ద విగ్రహాల వినాయక మండపాల నిర్వహకులు స్వచ్ఛందంగా నన్నూరు టోల్గేట్ , ఉలిందకొండ తడకనపల్లి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లలో నిమజ్జనాలు నిర్వహించుకున్నారని తెలిపారు.కర్నూలు నగరంలోని దాదాపు 2500 విగ్రహాలు నిమజ్జనము కొరకు తరలివచ్చాయని మంత్రి తెలిపారు.

వినాయక నిమజ్జనాన్ని విజయవంతం చేసిన విధంగా ఈ విధమైన పట్టుదలతో కర్నూలు ను స్మార్ట్ సిటీగా చేసేందుకు కృషి చేస్తున్నానని , ఏ బి సి క్యాంపులలో హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు తప్పక జరుగుతాయని , ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడారుకు నీటి సౌకర్యం వెంటనే ఏర్పడుతుందని తెలిపారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి కేటాయించిన 143 కోట్ల రూపాయలతో కర్నూలు ను అభివృద్ధి చేస్తామని మంత్రి భరత్ గుప్త తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్త ఈ నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి అన్నివేళలా అందుబాటులో ఉండి ఘనంగా నిర్వహించిన కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీస్ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లు , ఇరిగేషన్ ఇంజనీర్లు , మత్స్యశాఖ , విద్యుత్ , మెడికల్ , ఎక్సైజ్ అగ్నిమాపక దళం , ఆర్ అండ్ బి , ఆర్ టి సి , రెవిన్యూ , గణేష్ ఉత్సవ సమితి , గాయత్రి గో సేవ సంస్థ మొదలగు సిబ్బంది అందరికీ పేరుపేరును చదివి శుభాకాంక్షలు , కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ... మంత్రి భరత్ గుప్త గారి ఆదేశాల మేరకు కేసీ కెనాల్ మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు ఘనంగా చేశామని అనుకున్న దానికంటే ఎక్కువ విగ్రహాలు నిమజ్జనాలు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. కేసీ కెనాల్ నీటిని శుభ్రపరచడానికి మంత్రి భరత్ గుప్త కంపెనీ ద్వారా దాదాపు 8 లక్షల రూపాయల విలువ చేసే హైపో ద్రావణము మరియు ఆలం ను వినియోగించటము జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరగటానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్ చీఫ్ ఇంజనీర్ కబీర్ మాట్లాడుతూ... మంత్రి భరత్ గారి కృషి వలన కెనాల్ పంప్ హౌస్ లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా , వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ఘనంగా జరిగిందని ఇందులో మున్సిపల్ కమిషనర్ ముఖ్య భూమిక పోషించారని తెలియజేశారు ఎస్.ఈ. రాజన్ బాబు మాట్లాడుతూ... గతంలో 2017 లో నేను డిఈ గా ఉన్నప్పుడు కేసీ కెనాల్ లో ఈ విధంగానే గోడలు కట్టి నిమజ్జనానికి సహకరించాన ని ఇప్పుడు ప్రత్యేకమైన పరిస్థితులలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అతి తక్కువ సమయంలో అందరి సహకారంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ రమణమూర్తి , ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శైలేశ్వర్ , ఆర్ అండ్ బి ఇంజనీర్ సునీల్ రెడ్డి , డాక్టర్ రఘు , డీడీ ఫిషరీస్ రంగనాథ్ , ఎలక్ట్రికల్ ఇంజనీర్ సుబ్బన్న , మంత్రి ఓ ఎస్ డి తిరుపాల్ బాబు , గణేష్ ఉత్సవ సమితి మరియు గాయత్రి గో సేవ సభ్యులు జగదీష్ గుప్తా , గోరంట్ల రమణ , రంగ స్వామి , వేణుగోపాల్ మొదలగువారు ఈ కార్యక్రమంలో తమ అనుభవాలను తెలుపుతూ మంత్రి టీజీ భరత్ గుప్త మరియు అధికారులను అభినందిస్తూ ప్రసంగించారు. ఈ సమావేశానికి నిమజ్జన కార్యక్రమంలో పాలుపంచుకున్న అధికారులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# కూరగాయలు,ఆకుకూరలతో ఆరోగ్యం

దొర్నిపాడు సెప్టెంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ ఆకుకూరలపై అవగాహగాహన కల్పిస్తున్న



గృహ మహిళ దొర్నిపాడుప్రతి గర్భిణీ, బాలింత తప్పని సరిగా ఆకుకూరలను తీసుకోవాని దీంతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ అదేవిధంగా గృహ మహిళలు సూచించారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలనునిర్వహించారుఈసందర్భంగఆమెమాట్లాడుతూ ఆకుకూరలతోపాటుకూరగాయలు,రాగులు, కొర్రలు వంటి చిరుధాన్యాలను రోజువారీగా ఆహారంలో తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలకు రక్తహీన లేకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లారీ కేబిన్‌లో మహిళ అనుమానాస్పద మృతి కేసు ఛేదన: భార్యను లారీతో తొక్కించి చంపిన భర్త అరెస్ట్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అనుమానం పెనుభూతమై కట్టుకున్న భార్యపైనే అత్యంత



కిరాతకానికి ఒడిగట్టిన ఘటనలో నిందితుడిని ఉలిందకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. చంద్రబాబు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... ?ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు గ్రామ సమీపంలో హైవే సర్వీస్ రోడ్డుపై నిలిపి ఉంచిన ఓ లారీ కేబిన్‌లో, కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బోయ ఉలువ లక్ష్మీదేవి (35) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులు క్రైమ్ నం. 90/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ?పోలీసుల విచారణలో దిగ్భ్రాంతికర నిజాలు వెలుగుచూశాయి. వెల్దుర్తి మండలం నరసాపురం గ్రామానికి చెందిన మృతురాలి భర్త బోయ మల్లికార్జున (38), భార్యపై అనుమానం పెంచుకున్నాడు. సెప్టెంబర్ 11, 12 అర్ధరాత్రి సమయంలో పుట్టింట్లో ఉన్న లక్ష్మీదేవిని తన లారీలో ఎక్కించుకుని బయలుదేరాడు. బళ్లారి చౌరస్తా – చెన్నమ్మ సర్కిల్ మధ్యలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద సర్వీస్ రోడ్డుపై లారీని ఆపాడు. అక్కడ భార్యతో గొడవపడి విచక్షణారహితంగా దాడి చేశాడు. అనంతరం ఆమె నడుముపై లారీ ముందు టైరు ఎక్కించి తీవ్రంగా గాయపరిచాడు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమెకు ఎలాంటి వైద్య చికిత్స అందించకుండా, రెండు రోజుల పాటు లారీ కేబిన్‌లోనే ఉంచడంతో లక్ష్మీదేవి ప్రాణాలు విడిచింది. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడు బోయ మల్లికార్జునను సీఐ చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసి, కర్నూలు జేఎంఎఫ్‌సీ (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని జిల్లా కేంద్ర కారాగారానికి తరలించినట్లు సీఐ వెల్లడించారు.

# బాలుడు అదృశ్యం కేసు నమోదు

దొర్నిపాడు సెప్టెంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ వయస్సు (13) అదృశ్యమైనట్లు హెడ్కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఆయన శు



క్రవారంతెలిపారు.తల్లిదండ్రులు లేక పోవడంతో మేనమామ నరసింహుడు ఇంట్లో ఉంటూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 23న ఉదయం పాఠశాలకు వెళ్తున్నానని బ్యాగ్తో వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో స్నేహితులు. బంధువులను అడిగి తెలుసుకున్నారు. అయినఆచూకీలభించకపోవడంతో మేనమామ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు మేనమామ నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్కానిస్టేబుల్ తెలిపారు.

# వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రమైన రుద్రవరం లోని తహశీల్దార్ కార్యాలయం



ఆవరణలో చేపట్టిన వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం 10వ రోజు తహశీల్దార్ కార్యాలయం దగ్గర సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షలో పాల్గొన్న వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 10 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి తమకు సంబంధించిన సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి.. రజినీ భాయ్ సంస్మరణ సభ

**-కళాకారులు భౌతికంగా దూరమైనా.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.**

**-కళాకారుల సేవలను స్మరించుకోవడం సమాజ బాధ్యత: వక్తలు.**

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో, మహాయోగి లక్ష్మమ్మ సరస్వతి నాట్యమండలి కార్యాలయంలో శ్రీ లలిత కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో సినీ గాయకుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సభ, కర్నూలు జిల్లా రంగస్థల కళాకారిణి ఏ. రజినీ భాయ్ సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. శ్రీ లలిత కళా సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి. నల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీప్రియులు, బీసీ ఫెడరేషన్ నాయకులు పాల్గొని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, రజినీ భాయ్ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ జి. నల్లారెడ్డి మాట్లాడుతూ "కళ కళ కోసం కాదు.. ప్రజల కోసం" అనే భావనతో కళాకారులు తమ జీవితాలను కళారంగానికి అంకితం చేస్తారని అన్నారు. కళాకారులు, కవులు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు అందించిన కళా సేవల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 15 భాషల్లో వేలాది పాటలు పాడి సంగీత ప్రియులను అలరించారని, ఆయన స్వరం భారతీయ సంగీత ప్రపంచంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. అలాంటి మహోన్నత కళాకారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి వారి సేవలను స్మరించుకోవడం కళాభిమానులు,



ప్రేక్షకుల బాధ్యత అని అన్నారు.

అదేవిధంగా కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖ రంగస్థల కళాకారిణి ఏ. రజినీ భాయ్ ఇటీవల మృతి చెందడం కళారంగానికి, ప్రేక్షకులకు తీరని లోటని నల్లారెడ్డి పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో, పల్లెల్లో రంగస్థల ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను అలరించారని గుర్తుచేశారు.

కర్నూలు జిల్లాలో అల్లు ప్రకాశం, వెల్దుర్తి వెంకట నర్సు, బీసీ కృష్ణ తదితర ప్రముఖ రంగస్థల కళాకారులతో పాటు రజినీ భాయ్ కూడా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చేతుల మీదుగా సత్కారం పొందడంతో పాటు నంది అవార్డు కూడా అందుకున్న ఘనత ఆమెకు ఉందని పేర్కొన్నారు. ఆమె మృతి కళాకారులకు, కళాభిమానులకు తీరని లోటుగా మిగిలిపోయిందన్నారు.

కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, రంగస్థల కళాకారులు చిగురు లక్ష్మణ్ యాదవ్, వల్లీషా, పత్తికొండ రవికుమార్, వీరభద్రి, పెద్దయ్య, చిట్టిబాబు, హార్మోనియం కళాకారులు తిక్కయ్య, రుద్రాక్షలు మహేష్, స్వామి వెంకటేష్, అడ్వకేట్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, రజినీ భాయ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కళాకారుల సేవలను స్మరించుకోవడంతో పాటు వారు అందించిన కళా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com